# ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం..

### ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



గౌతంనగర్ డివిజన్, మధుసూదన్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 27: తెలంగాణలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్, మధుసూదన్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్, ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ రాష్ట్రం, మనమంతా అభివృద్ధిలో ముందుకెళ్తామన్నారు. అనంతరం కల్వకుంట్ల వంశీధర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకోసం పనిచేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, స్వప్న, కోల లీల, మేకల లక్ష్మణ్ యాదవ్, సతీష్‌పాల్గొన్నారు.



యాప్రాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుంట్ల వంశీధర్ రావు

## సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయండి..



చంద్రగిరి కాలనీలోని వేదపాఠశాలలో జరిగిన హోమంలో పాల్గొన్న అంతరం ఓట్లు అభ్యర్థిస్తున్న మర్రి మమతా రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 26: అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. సోమవారం వినాయకనగర్ డివిజన్ వేదపాఠశాలలో జరుగుతున్న హోమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం చంద్రగిరికాలనీలో ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ రాష్ట్రం, మనమంతా అభివృద్ధిలో ముందుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీకే హన్మంతరావు, గాండ్ల గణేశ్ బాబు , తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాలనీలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న జీకే హన్మంతరావు, గాండ్ల గణేశ్ తదితరులు



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , నేతలు



ఇంటింటి ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్‌లో మైనారిటీ మహిళలతో మర్రి మమతారెడ్డి

## బీఆర్ఎస్ గెలుపు తథ్యం

### మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి .. జోరుగా సాగుతున్న ప్రచారం

మల్కాజిగిరి, నవంబర్ 27: మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి ప్రచారం, సమావేశాలకు మంచి స్పందన ఉందని అన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, కుల సంఘాలు, ఆటో, డీసీఎం డ్రైవర్స్ సంఘాలతో పాటు కార్మిక సంఘాలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించాయని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంత్రి కేసీఆర్‌తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడి పోతున్నట్లు వస్తున్న సర్వే రిపోర్టులతో బెంబేలెత్తుతూ ఘర్షణ పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు. దీంతో ప్రజలు అప్రమత్తతతో ఉండాలని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ నాయకుని రాజకీయ జీవితానికి చరమగీతం పాడాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి.. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిశోర్, సునీతారాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాముయాదవ్, అనిల్ కిశోర్, రమణారెడ్డి, డోలీ రమేశ్, అమీనుద్దీన్, భాగ్యనందరావు, చిన్న యాదవ్, పుదారి రాజేష్‌కన్న, సయ్యద్ మోసిన్, నిర్మలారెడ్డి పాల్గొన్నారు.



గౌతంనగర్ డివిజన్, ఐఎన్ నగర్‌లో జరిగిన సమావేశంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న అధ్యక్షుడు రమణారెడ్డి, తదితరులు



సికింద్రాబాద్ లాలాగూడలోని రైల్వే ఉద్యోగుల సంఘం నాయకులతో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న మర్రి మమతారెడ్డి



మల్కాజిగిరి డివిజన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మమతారెడ్డి



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారంచేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మల్కాజిగిరి సర్కిల్, బ్యాంక్ కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



సఫిల్‌గూడలోని సంతోష్ బాబు కొలోనిల్‌పార్కులో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న పార్టీ నేత బోనగిరి సురేశ్ యాదవ్



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటాపురం డివిజన్ ,ఇందిరానగర్‌లో ఓటింగ్ ప్యాడ్‌పై కారు గుర్తు బటన్ రెండవదని సూచిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ మోసిన్, తదితరులు